పలు అభివృద్ధి పనులకు భూమి పూజలు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సహకారంతో పల్లిసారథి పంచాయతీలో సుమారు 27 లక్షల రూపాయల నిధులతో జిజిఎంపి, ఎంపిపి నిధుల పనులకు శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ రిటైరింగ్ 9 అడుగుల ఎత్తు, స్లోప్‌వెంప్ మట్టి పిల్లింగ్ మరియు డ్రైనేజీ నిర్మాణం పనులు చేపడుతున్నామని అన్నారు. 27 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు ఎంపిపి, సర్పంచ్‌లు, వార్డుమెంటరులు, వైఎస్ఆర్ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

గాంధీనగర్‌లో పైపులైన్ పనులు పరిశీలన

విశాలాంధ్ర-నరసన్నపేట : పట్టణంలో గాంధీనగర్ వీధుల్లో గత మూడు రోజుల నుండి త్రాగునీరు సరఫరా కాకపోవటంతో శనివారం మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు పంచాయితీ సిబ్బందితో పైపులైన్ మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా కాలువలో పూడికలు తీయించి, పైపులైన్ పనులు చేయగా మరలా త్రాగునీరు లీక్ కావటంతో నూతనంగా పైపులు వేసి, గాంధీనగర్ ప్రజానీకానికి సాయంత్రానికి తాగునీరు అందచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, ఈవో, సవర చిన్నారావు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

మేళతాళాలతో అక్షింతలు ఊరేగింపు

విశాలాంధ్ర-రణస్థలం : అందరి దేముడు శ్రీరామ చంద్రమూర్తి కలియుగంలో భక్తులకు కల్పించిన అద్భుత అవకాశం. అయోధ్యలో వచ్చే నెలలో శ్రీ సీతారామ విగ్రహ ప్రతిష్టలో భాగంగా ముందుగా అయోధ్య బాలరాముని వద్ద పూజ చేసిన అక్షింతలు 03.12.2022 అనగా ఆదివారం మధ్యాహ్నం 3 ఘంటలకు మండల కేంద్రంలో గల రామతీర్థాలు జంక్షన్ వద్ద ఉన్న ఆంజనేయ విగ్రహం వద్దకు వస్తున్నాయని, శ్రీరామ జన్మ తీర్థ క్షేత్ర రణస్థలం మండల ప్రముఖ్ బలివాడ శ్రీనివాసరావు తెలిపారు. వీటిని ఊరేగింపుగా అయ్యప్ప ఆలయము వరకు ఊరేగింపుగా మేళతాళాలతో తీసుకువెళ్లడం జరుగుతుందని, కావున పురప్రజలు ఆ సమయానికి ఆంజనేయు విగ్రహం వద్దకు చేరుకొని ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనాలని శ్రీనివాసరావు కోరారు. ఇక్కడకు వచ్చే భక్తులు హారతులు, దీపాలతో పాల్గొనాలని సూచించారు.

మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్సీ నర్తు

విశాలాంధ్ర-కవిటి : గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని రాజపురం గ్రామం రంగాల వీధిలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 2.50 లక్షల రూపాయలతో సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో నర్తు రామారావు చేతుల మీదగా చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు పూర్తిస్థాయిలో నిర్మాణ పనులు చేపట్టి గ్రామీణ రోడ్లకు హంగులు దిద్దటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, సర్పంచ్ సనపల జానకిరావు, ఎంపీటీసీ ఎస్ కృష్ణారావు, పిఎసిఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్, సత్యనారాయణ పాడి,బి డిల్లిబాబు, వైయస్సార్ సిపి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు విడనాడాలి

విశాలాంధ్ర-పలాస : బాల్యవివాహాలు విడనాడాలని ఎంపీడీవో రమేష్ నాయుడు అన్నారు. శనివారం మండలం లో గత రెండు వారాలు నుండి 19 పంచాయతీలలో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగ వివక్షత లేకుండా చేయాలని, బాల్య వివాహాలు తగ్గించాలని, మహిళల్లో రక్త హీనత లేకుండా చేయాలని, ఆడపిల్లలు ను చదివించాలని అవగాహనా కలిగిస్తూ, ప్రతిజ్ఞ లు, ర్యాలీ లు చేస్తూ మహిళలు అవగాహన కల్పించామని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎపిఎమ్ బి మల్లేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ లు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ స్వర్ణోత్సవ జిల్లా కౌన్సిల్‌ను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-మందస : కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 3వ తేదీన జరిగే యుటిఎఫ్ స్వర్ణోత్సవ జిల్లా కౌన్సిల్ విజయవంతం చేయాలని యుటిఎఫ్ మండల శాఖా అధ్యక్షులు జగదీష్ అన్నారు. శనివారం మందస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మందస మండల యుటిఎఫ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యారంగం 117వ జీవోను వలన ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అలాగే ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో చాలా ఒత్తిడికి లోనవుతున్నామని, స్కూల్ అసిస్టెంట్లకు ఇంక్రిమెంట్లను ఇంతవరకు మంజూరు చేయకపోవడం దారుణమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజాన పరమేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్ గుంట కోదండరావు, జిల్లా అకడమిక్ సెల్ కో కన్వీనరు గున్న రమేష్‌లు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక : గౌరవ అధ్యక్షులుగా కొర్ల తేజేశ్వరరావు, అధ్యక్షులుగా జగదీష్, సహాధ్యక్షులుగా ప్రియాంక, మహారాణా గంట, గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా దాసరి ఈశ్వరరావు, కోశాధికారిగా సోమనాథ్ శిష్టు, సిపిఎస్ కన్వీనరుగా దూగాన మాధవరావు, ఆడిట్ కమిటీ కన్వీనరుగా పుచ్చ ఈశ్వరరావు, కోశాధికారిగా సోమనాథ్ శిష్టు, జిల్లా కౌన్సిలర్లుగా జగదీష్, ఈశ్వరరావు, స్వప్న, జె.సోమేశ్వరరావు, సుధారాణి, జయరాం, రమేష్, సోమేశ్వరరావు, పల్లి జగన్మోహనరావు, కొర్ల సోమేశ్వరరావు, పి.కొండలరావు, కె.మాధవరావుతో మండల కార్యదర్శులుగా పాటు 14 మంది సభ్యులుగా ఎన్నికయ్యారు.

పలు సంఘాల నేతలను కలిసిన బీసీ సంఘ నాయకులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టా చంద్రపతి రావు, అమిరుల్లా బేగ్, పాలేన ప్రసాద్, తదితర బీసీ నాయకులు శనివారం జిల్లా సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు గొండు శంకర్‌కి శనివారం తన స్వగృహంలో కలిశారు. ఈనెల 07.12.23. నుండి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళ రావుయాదవ్ నాయకత్వం లో జరుగుతున్న రథ యాత్ర శ్రీకాకుళం జిల్లాలో 07, 08 తేదీలలో ప్రారంభం కానున్నదని, బీసీ రథయాత్ర అన్నీ పార్టీలులకు చెందిన రాజకీయ నాయకులు, ప్రజా ప్రతీ నిధులు, బీసి,మహిళలు, బీసీ ఉద్యోగులు, బీసీ యువత, బీసీకుల సంఘ నాయకులు, అందరు పాల్గొని రథ యాత్ర జయప్రదం చేయాలని కోరారు. అలాగే సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి ని కూడా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు పిట్ట. చంద్రపతి రావు, అమిరుల్లా బేగ్, కయితీ వెంకటరమణ, పాలేన ప్రసాద్‌లు సీపీఐ కార్యాలయంలో కలుసుకొని రథ యాత్ర పోస్టర్ ను ఆవిష్కరణ చేసి జిల్లాలో బీసీ రథయాత్రకు మా సహాయం ఉంటుందని శ్రీరామ్మూర్తి హామీ ఇచ్చారు.

మా భూములను అక్రమంగా కొట్టేస్తున్నారు

మెట్టూరు దళితులు నిరసనలు

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం మెట్టూరు గ్రామ దళితులకు సంబంధించిన భూములను ,ప్రభుత్వానికి చెందిన భూములను కొందరు అధికార పార్టీ నాయుకులు కబ్జా చేస్తూ విక్రయాలు చేస్తున్నారు అంటూ శనివారం మెట్టూరు గ్రామ దళితులు నిరసన వ్యక్తం చేశారు. గ్రామానికి వెళ్లి ప్రధాన రహదారిని దిగ్బంధనం చేశారు. రోడ్‌కు అడ్డాగా వాహనాన్ని పెట్టి తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. పరిస్థితి ఉద్రేకంగా మారడం ఈ సమాచారం తెలియడంతో కొత్తూరు ఎస్ఐ అహమ్మద్ సిబ్బంది తో చేరుకున్నారు రెవెన్యూ అధికారులు కూడా చేరుకున్నారు తమకు న్యాయం జరిగేవరకు ఆందోళన విరమించమని పట్టుపట్టారు. ఒక దశలో ఒక యువకుడు చొక్కా విప్పిఒంటిపై పెట్రోల్ పోసుకొవటానికి సిద్ధం కాగా పోలీసులు అడ్డుకున్నారు. సమస్య పరిష్కారానికి సహకరిస్తామని పోలీసులు, రెవెన్యూ అధ్ధిరులు హామీ ఇవ్వడంతో దళిత యువకులు నిరసనలు విరిమించారు.

మిచౌంగ్ తుఫాన్‌తో అన్నదాతల్లో ఆందోళన

- భారీ వర్షాలు పడితే రైతు కుదేలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ఈ యేడాది వర్షాలు సమయానికి కురవనప్పటికీ వరి పంట బాగా పండింది ఫర్వాలేదు అనుకున్న సమాయానికి దోమపోటు రావడం, దానికి మందులు కొట్టుకొని పంట చేతికి వచ్చే సమయానికి ఈ మిచౌంగ్ తుఫాన్ భారీ తుఫానుగా తలెత్తే ప్రమాదం ఉందన్న వాతావరణ శాఖ సమాచారంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట తుపాను రూపంలో తమకు ఎక్కడ దక్కకుండా పోతోందోనని భయాందోళనకు గురవుతున్నారు. మండలంలో రైతులు ఈ ఖరీఫు సీజన్‌లో వంశధార కాలువలు, ఎత్తిపోతల పథకాలు, జీవగెడ్డలు, చెరువుల కింద వరి సాగు రైతులు సుమారు 12వేలు హెక్టార్లులో చేశారు. ఖరీఫ్ ప్రారంభం తరువాత వర్షాలు సమృద్ధిగా కురవకపోయిన వంశధార కాలువ ద్వారా వచ్చే నీటితో చెరువుల కింద వ్యవసాయం సాగించే రైతులు ముందుగా వరినాట్లు వేశారు. వరి పంటకు ఇబ్బంది లేదనుకున్న రైతులకు ఇప్పుడు తుఫాను వచ్చే ప్రమాధం ఉందన్న వాతావారణశాఖ హెచ్చరికలతో రైతులు ఆందోళనలకు గురవుతున్నారు. ప్రస్తుతం మండలంలో వరి కోతలు ముమ్మరంగా ఉండటంతో 70శాతం వరి కోతకోసి పోలాల్లో ఎండుతుంది. ఇప్పుడు ఈ తుఫాన్ ప్రభావంతో శనివారం ఉదయం నుంచి మబ్బులు గాలులతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. ఈ తుఫాన్ వల్ల బారీ వర్షాలు పడితే రైతులు భారీ నష్టం వాటిల్లు తుందని పలువురు పేర్కొంటున్నారు. మరో పది రోజుల్లో పంట ఇంటకి వచ్చేదని, మొన్న తుఫాన్ బారినుంచి తప్పకున్నామంటే మళ్లి ఈ తుఫాన్ మమ్మలను వెంటాడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎకరాకు సుమారు రూ. 20 వేలు ఖర్చు చేశామని రైతులు చెబుతుండగా, కౌలు రైతులకు అదనంగా రూ.10 వేలు ఖర్చవుతుంది. అప్పులు చేసి పంటలకు పెట్టుబడులు పెట్టామని తుపాన్లు తమను వెంటాడుతున్నాయని ఆవేదన చెందుతున్నారు.

అభివృద్ధి పనులపై దృష్టి సారించాలి : తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-శ్రీకాకుళం : స్థానిక సంస్థలకు నిధులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని అభివృద్ధి పనులపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. జెడ్పీ ఛైర్పర్సన్ పిరియా విజయ అధ్యక్షతన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ ఒక్కరికి ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీ ఇళ్లకు ఎలాంటి అడ్డంకులు ఉండరాదని, అక్కడ మౌలిక వసతుల కల్పనలో ఆలస్యం అవ్వకుండా త్వరిత గతిన పనులు చేయాలన్నారు. నవరత్నాల అమలు మొదటి ప్రాధాన్యతని ఎప్పుడూ గుర్తించుకోవాలన్నారు. తొలుత గృహ నిర్మాణ శాఖతో సమీక్ష ప్రారంభించి పాఠశాల విద్యాశాఖ పై ఆయన సభ్యులతో కలిసి సుదీర్ఘ చర్చ చేశారు. నాడు నేడు పనులలో బిల్లుల పెండింగ్‌పై గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇసుక లభ్యతపై ఇబ్బందులు తలెత్తుతున్నాయని సభ్యులు కోరడంతో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాటకర్ మాట్లాడారు. వారంలో జిల్లాలో స్టాక్ పాయింట్స్ ఏర్పాటు చేస్తామని, ముందుగా కంచిలి, ఇచ్చాపురంలలో వాటిని ప్రారంభిస్తామని చెప్పారు. జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ పనులు, నీటిపారుదల శాఖ, వ్యవసాయ శాఖ, ముఖ్య ప్రణాళిక విభాగం పర్యవేక్షిస్తున్న కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతున్న పనులపై సమీక్ష నిర్వహించారు. సభ్యులు లిఖిత పూర్వకంగా కూడా తమ సమస్యలను తెలియజేయవచ్చని జెడ్పీ ఛైర్పర్సన్ విజయ కోరారు. సమావేశంలో సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా పరిషత్ సీఈఓ ఆర్. వెంకట్రామన్, ఎమ్మెల్సీ, సహాయ మంత్రి పాలవలస విక్రాంత్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్ర శేఖర్, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి, కంబాల జోగులు, విశ్వసరాయ కళావతి, పలు మండలాల జెడ్పీటీసీ, ఎంపీపీలు, జిల్లా ఉన్నాధికారులు పాల్గొన్నారు.

రైతులకు జంతు ఆరోగ్య కార్డులు అందజేయాలి

విశాలాంధ్ర-పలాస : రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రతి రైతుకు జంతు ఆరోగ్య కార్డులు అందజేయాలని జిల్లా వెటర్నరీ వైద్యుల సంఘ అధ్యక్షు, కార్యదర్శులు డాక్టర్ డి శ్రీకాంత్, పి చంద్రశేఖర రావు లు అన్నారు శనివారం పలాస ఏరియా వెటర్నరీ హాస్పిటల్ క్యాంపస్‌లో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు, పారావేట్స్, ఏహెచ్ఏలు, గోపాలమిత్రల పలాస, మందస మండలానికి సంబందించి నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలాస, మందస మండలాల్లోని రైతు భరోసా కేంద్రంలోని ఏహెచ్ఏలు ప్రతి రైతుకు జంతు ఆరోగ్య కార్డులు అందజేయాలని, కార్డులో పూర్తి సమాచారం ఉండేలా చూడాలని సూచించారు. అలాగే ఇచ్చిన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన పనులలో ఎ గ్రేడ్‌ని సాధించాలని,4 నుండి 8 నెలల వయస్సు గల ఆడ దూడలకు బ్రూసెల్లోసిస్ టీకాలు వేయాలి మరియు గొర్రెలు మరియు మేకలకు పిపిఆర్ టీకాలు వేయించాలి తెలిపారు.పిఎమ్ కెసిసి సంబంధిత బ్యాంకులకు ఇచ్చిన దరఖాస్తును గుర్తించి, పశువుల రుణం మంజూరు కోసం బ్యాంకర్లతో సంప్రదించాలి. ప్రతి వారం ప్రత్యేకించి మంగళవారం రైతు భరోసా కేంద్రాల్లో అధికారులు హాజరవుతున్న అవగాహన కార్యక్రమం (పశు విజ్ఞాన బడి) నిర్వహించాలని పశుసంవర్ధక సహాయకులకు సూచించారు. ఎవిహెచ్ పలాస సిబ్బంది,జిల్లా ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన అసిస్టెంట్ డైరెక్టర్ డా.పి.చంద్రశేఖర్ రావు మరియు జిల్లా వెటర్నరీ వైద్యులు అధ్యక్షుడిగా ఎన్నికైన డా.డి.శ్రీకాంత్లను మందస, పలాస సిబ్బంది సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ కె. ఉమాభారతి, డా.కె.మధుబాబు, పారాస్టాఫ్ ధర్మేంద్ర, కళ్యాణ్, లక్ష్మి, వీరాస్వామి, ప్రసన్న, అన్ని ఏహెచ్ఏలు, మినిస్టీరియల్ సిబ్బంది హాజరయ్యారు.

ఆదిత్యుని దర్శించుకున్న చలన చిత్ర గాయని

విశాలాంధ్ర-అరసవల్లి : ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీసూర్యనారాయణ స్వామి వారిని శనివారం ఉదయం తెలుగు చలన చిత్ర గాయని నిఖితా శ్రీవల్లి కుటుంబసమేతంగా దేవాలయంనకు విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు.వారికి శ్రీ స్వామివారి జ్ఞాపికను ఆలయ సీనియర్ అసిస్టెంట్ కృష్ణమాచార్యులు అందజేశారు. వీరితోపాటు ఆలయ ఈవో వి.హరి సూర్య ప్రకాష్ ఉన్నారు.

పశుసంవర్ధక శాఖ ఏడిగా లోకనాథం

విశాలాంధ్ర -సారవకోట/ జలుమూరు : ఎక్స్ప్రెస్ న్యూస్ డిసెంబర్ 2 సారవకోట మండల పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులుగా డాక్టర్ మంద లోకనాథం శనివారం బాధ్యతలు చేపట్టారు ఇప్పటివరకు కోటబొమ్మాలి సహాయ సంచాలకులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనకు సారవకోట సహాయ సంచాలకులుగా పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు ఆయన కోటబొమ్మలి సారవకోట్ల ఏడిగా విధులు నిర్వహిస్తున్నారు.

తవ్వకాలు జరిపితే ఖబడ్దార్ : సీపీఐ నేతలు హెచ్చరిక

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి : కంచిలి మండలం సువాగడ గ్రామ పరిధిలో నల్లరాయి మెట్టపై గ్రానైట్ తవ్వకాలు జరిపితే ఖబడ్దార్ అంటూ సిపిఐ నాయకులు సాలిన నారాయణ స్వామి, ఐనింటి లోకనాథం తదితరులు హెచ్చరించారు. గ్రానైట్ తవ్వకాలకు అనుమతులు ఉన్నాయంటూ కొంతమంది వ్యక్తులు శనివారం కొండ వద్దకు చేరుకోవడంతో సిపిఐ నేతలు పలువురితో కలిసి అక్కడికి వెళ్లి హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతులు ఉంటే లిఖితపూర్వకంగా చూపించాలని కోరారు. గతంలోను ఇలాగే తవ్వకాలు కోసం వచ్చి హడావుడి చేశారని అన్నారు. ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోను సిపిఐ పార్టీ వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. గిరిజనులుఅధికంగా నివశిస్తున్న ఈ ప్రాంతంలో కొండపై తవ్వకాలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చూస్తూ సహించమని హెచ్చరించారు.

ఆర్‌బికేల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తాం

వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట : గ్రామాల్లో వున్న రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు పండించే ధాన్యం కొనుగోలు చేస్తామని వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శనివారం మండలంలో చిక్కాలవలస సచివాలయం పరిధిలో పిఏసియస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో దళారులు, మధ్యవర్తులకు ఎటువంటి స్థానం లేదని తెలిపారు. ధాన్యం అమ్మే రైతులు మిల్లులకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా మండల స్థాయి అధికారులు, సిబ్బంది ఏమైనా సమస్యలు వున్నట్లయితే వాటిని పరిష్కారం చేసి, రైతాంగానికి ప్రభుత్వం అందించే మద్దతు ధర బ్యాంకు ఖాతాల్లో జమ చేయిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్, కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, పిఏసియస్ అధ్యక్షులు, పొన్నాన దాలినాయుడు, త్రిసభ్య కమిటీ సభ్యులు, అంపోలు సుధాకర్, వాకముళ్ళ చక్రధరరావు, వైసిపి ప్రతినిధులు, లుకులాపు రవికుమార్, కింతలి చలపతిరావు, పుట్టా ఆదిలక్ష్మీ, మొయ్యి లక్ష్మునాయుడు, తహశీల్దార్, ఏ.సింహాచలం, వ్యవసాయశాఖ ఏడి, కె.రవీంద్రభారతి, ఏవో, కె.సునీత తదితరులు పాల్గొన్నారు.

యువతకు మంచి అవకాశం ఆడుదాం ఆంధ్రా...

- జిల్లాలో రిజిస్ట్రేషన్లు ప్రక్రియ ప్రారంభం
- కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరానికి జిల్లాలో రిజిస్ట్రేషన్లు ప్రారంభ మయ్యాయని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. శనివారం ఉదయం ఆయన ఆర్ట్స్ కళాశాల మైదానంలో క్రికెట్ నెట్ ప్రాక్టీస్‌లో స్థానిక యువతతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్రవ్యాప్తంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టారని ప్రతి సచివాలయం పరిధిలో వాలంటీర్లు రిజిస్ట్రేషన్ చేస్తారన్నారు. జిల్లాలోని అన్ని సచివాలయాల పరిధిలో డిసెంబర్ 15 నుంచి క్రీడల నిర్వహణకు శ్రీకారం చుడుతున్నామని, ప్రతి ఒక్కరిని క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించడమే ఆడుదాం ఆంధ్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. 15 ఏళ్ల పైబడిన ఆసక్తి కలిగిన వారు వెబ్‌సైట్, యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చునని చెప్పారు. సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడల నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఇందులో పురుషులు, మహిళలకు విడివిడిగా క్రీడలు నిర్వహిస్తారని తెలిపారు. డిసెంబర్ 15 నుంచి 2024 ఫిబ్రవరి 3 వరకు క్రికెట్, కబడ్డీ ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ 5 అంశాలలో క్రీడా పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఐదు క్రీడ అంశాలే కాకుండా స్థాని కంగా డిమాండ్ మేరకు సాంప్రదాయ క్రీడలను కూడా నిర్వహించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. సచివాలయం స్థాయిలో క్రీడలన్నీ 12 రోజులపాటు కొనసాగుతాయని ప్రతి సచివాలయంలో పురుషులు రెండు టీములు మహిళలు రెండు టీములు మొత్తంగా నాలుగు టీములు ఆడేలా షెడ్యూల్ వేశారన్నారు. క్రీడలలో ఆసక్తి కల్గిన ప్రజలు ఎవరైనా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అన్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు అర్హులు కారని తెలిపారు. సచివాలయం స్థాయిలో గెలుపొందిన జట్లకు మండల, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలు జరుగుతాయని చెప్పారు. ఆసక్తి ఉన్న 15 ఏళ్లకు పైబడిన వారు ఇవాల్టి నుంచి సమీపంలోని గ్రామ లేదా వార్డు సచివాలయంలో, వాలంటీర్ల ద్వారా కానీ, (హెచ్‌టీటీపీఎస్.// ఆడుదామాంధ్ర. ఏపీ.జీవోవీ.ఇన్‌లాగిన్ ఆన్‌లైన్) అనే వెబ్‌సైట్ ద్వారా లేదా యాప్ ద్వారా సులభతరంగా నమోదు చేసుకోవచ్చని చెప్పారు. క్రీడలు ఆడేందుకు అవసరమైన అన్ని క్రీడా సామగ్రిని ఆయా మండలాలకు తరలించారని అక్కడ నుంచి వాటిని సచివాలయాలకు తరలిస్తారని కలెక్టర్ చెప్పారు.

ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందజేసిన వాలంటీర్

విశాలాంధ్ర-సంతబొమ్మాలి : సంతబొమ్మాలి సచివాలయం 2 పరిధిలో ఉన్న 72 సంవత్సరాలు వృద్ధురాలకు ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నందున, ఆసుపత్రికి వెళ్లి వాలంటీర్ కర్రి లక్ష్మణరావు డిసెంబర్ నెల పింఛన్లు అంద జేశారు. కొర్రాయి చిట్టెమ్మ ఇటీవల పక్షవాతం వ్యాధితో బాధపడుతూ, శ్రీకాకుళం సమీపంలో గల రాగోలు జేమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. ఆమె పింఛన్ అందుకోలేని పరిస్థితుల్లో వాలంటీర్ లక్ష్మణరావు ఆసుపత్రికి వెళ్లి పింఛను అందజేశారు. ఆయనతోపాటు మరో వాలంటీ గున్న దినేష్ ఉన్నారు.

ఖాతాదారుల బంగారానికి మాది భరోసా

- ఖాతాదారుల ప్రయోజనాలే బ్యాంకుకు ముఖ్యం
- ఎస్‌బీఐ డీజీఎం పంకజ్ కుమార్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : బంగారం పెట్టి లోన్ తీసుకున్న గార స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఖాతా దారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మీ బంగారం మీకు అందిస్తాం అని, ఎవరూ అధైర్య పడవద్దని ఎస్బీ ఐ డీజీఎం పంకజ్ కుమార్ ఖాతా దారులను కోరారు. గార శాఖలో ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎస్బీఐ ఖాతా దారుల ప్రయోజనాలు మాకు ముఖ్యం అని బంగారం కుదువ పేట్టి లోన్ తీసుకున్న వారు ఎటువంటి అధైర్యపడొద్దని, 60 గోల్డ్ లోన్ బ్యాగులు మాయమైన అంశంలో దర్యాప్తు జరుగుతుందని, ఖాతాదారులకు ఇప్పటికే దీనికి సంబంధించిన సరైన సమాచారం అందించబడిందని తెలిపారు. ఖాతాదారుల ప్రయోజనాలను బ్యాంకు చూసుకుంటుందని, ఖాతాదారులెవరూ ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూస్తామని హామీ ఇచ్చారు. నివేదించబడినట్లుగా 86 మిస్డ్ బ్యాగ్‌లలో, 26 ఇప్పటికే రికవరీ చేయబడ్డాయని వాటిలోని వస్తువులు సక్రమంగా సక్రమంగా ఉన్నాయని, మిగిలిన బ్యాగ్‌ల రికవరీ ప్రక్రియ సరైన సమయంలో జరుగుతుందని, ఈ 60 బ్యాగులు మినహా గార బ్రాంచ్‌లో తాకట్టు పెట్టిన మిగిలిన బంగారమంతా సురక్షితంగా ఉందని, బంగారు రుణాలు తిరిగి చెల్లించే వినియోగదారులందరికీ వారి వస్తువులను డెలివరీ చేస్తామని, ఆందోళన చెందాల్సిన అవసరంలేదని ఆయన వెల్లడించారు. బ్యాంకు పట్ల తమ పూర్తి విశ్వాసం చూపుతున్న కస్టమర్లుకు కృతజ్ఞతలు తెలిపిన ఆయన బ్రాంచ్ సిబ్బంది కస్టమర్ అవసరాలను సక్రమంగా చూసుకుంటారని హామీ ఇచ్చారు. తమ కస్టమర్ల పట్ల ఎస్‌బిఐకి ఉన్న నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, ఏ కస్టమర్‌కూ, ఈ రూపేణా కూడా నష్టం జరగదని ప్రకటనలో ఖాతాదారులకు తెలిపారు.

చెరువుల ఆక్రమణలపై హైకోర్టు సంచలన తీర్పు

ఆనందం వ్యక్తం చేసిన ఆయుకట్టు రైతులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస మండలం చిన్నజొన్నవలస గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 108లో 7.10 ఎకరాల విస్తీర్ణం గల మోదుగుల చెరువు వుంది. చెరువు ఆర్ అండ్ బి మెయిన్ రోడ్డు పక్కనే ఉన్నందున ఆక్రమణదారులు ఆ చెరువును ఆక్రమణ చేసుకున్నారు. ఆ చెరువు కింద ఉన్న ఆయకట్టు రైతులు గ్రామస్తులు కలిసి ఆక్రమణదారులుపై చర్యలు తీసుకోవాలని ఆక్రమణలు తొలగించాలని మండల రెవెన్యూ అధికారులకు ఆర్‌డిఓకి కలెక్టర్‌కి పలుమార్లు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవడంలో రాజకీయ జోక్యం ఉన్నందున అధికారులు ముందుకి వెళ్లి చర్యలు తీసు కోవడానికి వెనకంజ వేసారు. ఆక్రమణదారులు మితిమీరి ఆక్రమణలు చేస్తు ఇష్టారాజ్యంగా చెరువు కప్పివేసి ఇల్లు నిర్మిస్తున్నారు, ఈ విషయంపై పత్రికలలో జరుగు తున్న ఆక్రమణ కథనాలు రావడంతో తహసిల్దారు విఆర్ఓ ఆక్రమణ జరుగుతున్న ప్రదేశంకి వెళ్లి ఆక్రమణ అడ్డుకున్నప్పటికీ ఆక్రమణదారులకు స్థానిక రాజకీయ నాయకులు అండదండ ఉండడంతో ఆక్రమణ ఆపకుండా ఇల్లు నిర్మించుకున్నారు. సంబంధిత రెవెన్యూ, ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్, ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసు కోవడంలో ముందుకు వెళ్లలేక పోయారు. ఎటువంటి చర్యలు చేపట్టక పోవడంతో ఆయుకట్టు రైతుల పంటలు పండించు కొనుటకు నీరు లేక గ్రామస్తులు తాగు నీరు సాగునీరు లేక నానా కష్టాలు పడుతున్నారు. నీరు పోయే చెరువు మధుములు కూడా ఆక్రమణదారులు కప్పివేశారు. అడి గిన రైతులపై దౌర్జన్యానికి కూడా పాల్పడు తున్నారు. అధికారులు స్పందించక పోవడంతో ఆందోళన చెందుతూ ఏమి చేయలేని పరిస్థితిలో ఆంధ్రప్రదేశ్ గౌరవ హైకోర్టు న్యాయవాది అంబటి శ్రీనివాసరావుకు నేతృత్వంలో ఆయకట్టు రైతులు కలిసి హైకోర్టుని ఆశ్రమించి రిట్టు పిటిషన్ నెంబర్ 196 -26 ఆఫ్ 2023 వేయడం జరిగినది. గౌరవ హైకోర్టు న్యాయమూర్తి వారు రైతులు కష్టాలను గుర్తించి చెరువులు సంమర్షణ ఉంటే సాగు నీరు తాగునీరు ప్రజలకు బాగుంటుందని రైతులకు పంటలు పండించు కొనుటకు వీలు కల్పిస్తూ ఆక్రమణ దారులపై చర్యలు చేపట్టాలని, ఆక్రములను తొలగించాలని గౌరవ హైకోర్టు న్యాయమూర్తి తీర్పుని ఇచ్చారు. ప్రభుత్వం హైకోర్టు తీర్పుని గౌరవించి ఆక్రమణదారులపై చర్యలు చేపట్టి ఆక్రమణలు తొలగించి, చెరువును గ్రామ ప్రజలకు రైతులకు సాగు, తాగునీరు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయమై ఎమ్మార్వో గణపతరావును ఎవరైనా కోరగా కోర్టు నుండి ఉత్తరువు ఆదేశాలు ఇంకా అందలేదని వాటి ఆధారంగా చర్యలు చేపడతామన్నారు.

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం..

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్ర బాబు నాయుడుకే సాధ్యమవు తుందని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోర గోవిందరావు పట్టణ పార్టీ అధ్యక్షులు సంపతరావు మురళీధరరావు అన్నారు. శనివారం పురపాలక సంఘం పరిధి 20 వార్డు వెంగళరావు కాలనీలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని యువతకు ఉపాధి లేక వలస పోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కార్పొరేషన్ల ను రాష్ట్ర ప్రభుత్వ నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. స్థానిక సంస్థలకు వచ్చే కేంద్ర నిధులు దారి మళ్లించ దంతో స్థానిక ప్రగతి నిలిచిపోయిందని. మంత్రులు ఎమ్మెల్యేలు మాటలే తప్ప పని కనిపించడం లేదని దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టిడిపికి అవకాశం కల్పించాలని వారి కోరారు. ఈ సందర్భంగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ బ్రోచర్లను ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రెడ్డి గౌరీ నాయకులు రెడ్డి రాంబాబు గద్దాపు రమణ స్థానికులు పాల్గొన్నారు.

సిఎం జగన్ ఆశయం ప్రజాహితం

టీడీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొడదాం
వైసీపీ నాయుకులు, వైస్ ఎంపీపీ లోతుగెడ్డ

విశాలాంధ్ర-కొత్తూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలు ప్రజా హితం రానున్న ఎన్నికల లో మరోసారి వైసీపీ విజయం, జగన్ రెండో సారి అధికారంలోకి రావడం ఖాయమని వైసీపీ జిల్లా కమిటీ కోశాధికారి వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వరప్రసాద్‌రావు అన్నారు. శనివారం కొత్తూరు తన కార్యాలయంలో వైసీపీ ముఖ్య నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలతో సమావేశాన్ని లోతుగెడ్డ నిర్వహించారు. ముఖ్యంగా ఓట్లు ఉన్నాయా లేవా తెలుసుకోవాలి. కొత్తగా 18యేళ్లు నిండినవారు ఓటర్లుగా చర్పించే బాధ్యత గ్రామస్థాయి నాయకులు తీసుకోవాలని లోతుగెడ్డ అన్నారు. ఆడుదాం ఆంధ్రా, ఆంధ్రాకు మరోసారి జగనే ఎందుకు లాంటి పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని పార్టీ శ్రేణులకు లోతుగెడ్డ దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యాక్రమంలో కొందరు వ్యక్తం చేసిన సందేహాలకు వైసీపీ జిల్లా కమిటి కోశాధికారి వైస్ ఎంపీపీ లోతుగెడ్డ సమాధానాలు ఇచ్చారు.

తిలారు పీహెచ్‌ను డీఎం అండ్ హెచ్‌వో అకస్మిక సందర్శన

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం తిలారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ ఎం. ప్రసాద్ అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో అమలు అవుతున్న వివిధ జాతీయ కార్యక్రమాలు అమలు తీరును ఆయన పరిశీలించారు. అసుపత్రి అభివృద్ధి కమిటీ (హెచ్‌డీఎస్) నిధులను అసుపత్రి అభివృద్ధికి వెంటనే ఖర్చు చేయాలని ఆదేశించారు. పర్యవేక్షణ సిబ్బంది గ్రామాల్లో తిరుగుతూ గ్రామ స్థాయి వైద్య సిబ్బందికి సూచనలు ఇవ్వాలని, ప్రభుత్వం ప్రతిపాధించిన లక్ష్యాలు అమలు అయ్యేలా ప్రతి ఒక్కరు పాటు పడాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి సంబందించిన పలు రికార్డులను, వైద్య పరికరాలను, మందులు శానిటేజర్ అంశాలను ఆయన క్షుణ్ణంగా ధర్యాప్తు చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ మనీష, డిప్యూటీ పారామెడికల్ అధికారి వాన సురేష్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ నూతన భవన శంకుస్థాపనకు
ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలి

ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కరుణాకర్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : శ్రీకాకుళం జిల్లా పరిషత్ రోడ్డు ఏపీటీఎఫ్ పాత కార్యాలయం వద్ద ఆదివారం ఉదయం 9.30లకు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన భవన శంఖుస్థాపన జరుగుతుందని, అనంతరం ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో బహిరంగ సమావేశం నిర్వహించటం జరుగుతుందని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమంను విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్.కరుణాకర్ శనివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో సిక్కోలును ప్రముఖ స్థానంలో నిలబెట్టిన ఘనత ఏపీటీఎఫ్ శ్రీకాకుళం ఫెడరేషన్ కార్యకర్తలదేనని, అటువంటి కార్యకర్తల చిరకాల వాంఛ అయిన ఫెడరేషన్ నూతన భవన నిర్మాణం ఆదివారం శంఖుస్థాపన జరుగుతుందని, ఈ చారిత్రాత్మక ఘట్టంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఉపాధ్యాయ సంక్షేమం కోసం నాటి నుండి నేటి వరకు అవిశ్రాంతంగా పోరాటం చేస్తున్న సంఘం ఏపీటీఎఫ్ అని ఆయన అన్నారు. ఏపీటీఎఫ్ ఆవిర్భవించి ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు జరుపుకున్న నేపథ్యంలో మన జిల్లా ముఖ్య పట్టణంలో నూతన భవన నిర్మాణం చేపట్టడం ఉపాధ్యాయలోకానికి ఆనందకరమైన విషయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పూజారి.రమేష్ బాబు, సనపల మురళీధర్ ఉన్నారు.

ఐటిడిఎ ఇంజనీరింగ్ కార్యాలయంపై ఆరోపణలు

విశాలాంధ్ర-మందస : మందస ఐటిడిఎ ఇంజనీరింగ్ ఉప కార్యాలయం పనితీరుపై చర్చ జరుగుతోంది. ఈ ఇంజనీరింగ్ కార్యాలయంలో డి.ఇ, ఎ.ఇలు ఎవరనేది బయటకు తెలియరావడం లేదని, కార్యాలయం తలుపులు ఎప్పుడు తెరుస్తారో తెలియని పరిస్థితి నెలకొందని పలువురు ఆరోపిస్తున్నారు. కార్యాలయంలో ఉండాల్సిన రికార్డులు కూడా కార్యాలయంలో లేవన్న ప్రచారం జరుగుతోంది. ఇక్కడ కార్యాలయం పేరుకే ఉందని పలువురు గిరిజనులు ఆరోపిస్తున్నారు. కార్యాలయంలో ఉండాల్సిన రికార్డులు ఆరు బయట వేరే చోట ఉంచుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ కార్యాలయం పరిధిలో జరుగుతున్న రోడ్లు భవనాలు నిర్మాణాలు సక్రమంగా జరగడం లేదని, నిర్మాణాలకు తగ్గట్టు నిధులు మంజూరు చేయకుండా అదనపు నిధులు మంజూరు చేసి పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గిరిజన ప్రాంతాల్లో కొన్ని చోట్ల పనులు జరగకుండా పనులు జరిగినట్లు తప్పుడు రికార్డులు సృష్టించి నిధులు కైంకర్యం జరిగినట్లు గిరిజనులు ఆరోపిస్తున్నారు. కార్యాలయం పనితీరుపై తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని, జరిగిన అభివృద్ధి పనులపై దర్యాప్తు జరపాలని గిరిజనులు కోరుతున్నారు.

ఇళ్లు వదిలి పల్లెల్లో నిద్ర

విశాలాంధ్ర-సోంపేట : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులకు రాజకీయంగా విరామం లేని దినచర్య కొనసాగుతుంది. సోంపేట, కంచిలి మండలాల్లో ఆ పార్టీ నాయకులు పగలంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్ ఎందుకంటే కార్యక్రమాన్ని నిర్వహించి రాత్రికి అదే గ్రామంలో పల్లెనిద్ర చేపడుతున్నారు. ఆయా గ్రామాల్లో గల సచివాలయాలు, సామాజిక భవనాల్లో వైకాపా నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలతో నిద్రపోతూ గ్రామ పరిస్థితులపై అక్కడే చర్చిస్తున్నారు. ఉదయం లేవగానే మళ్లీ గ్రామస్తులతో సమావేశమై గ్రామంలో అభివృద్ధికి సంబంధించిన విషయాలు, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై రచ్చబండపై చర్చిస్తున్నారు. ఈ విషయంలో కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి తన అనుచర గణంతో మరింత వేగవంతంగా కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ప్రతిరోజు గ్రామాలకు వెళ్లి రాత్రి వేళల్లో పల్లెనిద్రలో పాల్గొని పార్టీ పటిష్ఠత కోసం మరింతగా ప్రయత్నిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్ తమ పార్టీ శ్రేణులకు నిరంతరం వివిధ కార్యక్రమాలతో బిజీగా మార్చుతున్నారు. అందుకు ఏమాత్రం వెనుకాడకుండా నాయకులు సైతం అంకితభావంతో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు.

ఎన్.ఎస్.ఎస్. పీఓగా రమేష్ సాహు

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : ప్రభుత్వ జూనియర్ కళాశాల, సరుబుజ్జిలి జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారిగా రమేష్ సాహు నియమితులయ్యారు. ఈ మేరకు అంబేద్కర్ యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. కో-ఆర్డినేటర్ మురపాన అనూరాధ అధికారిక ఉత్తర్వులు జారీచేశారని ప్రిన్సిపాల్ రాబిల్లి భూషణరావు తెలిపారు. గతంలో ప్రోగ్రాం అధికారిగా పనిచేసిన దుగ్గివలస రాంప్రసాద్ నరసన్నపేటకు బదిలీ కావడంతో ఖాళీ అయిన ఈ పోస్టులో రమేష్ సాహుని ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. జంతుశాస్త్ర అధ్యాపకునిగా పనిచేస్తోన్న రమేష్ సాహు ప్రోగ్రాం అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వర్తించనున్నారు. సేవాభావం, సామాజిక అంశాలపై అవగాహన ఉన్న రమేష్ సాహూ పీఓగా బాధ్యతలు చేపట్టడం పట్ల అధ్యాపకులు నాగేంద్ర, రామకృష్ణ, ఆకెళ్ళ రామారావు, శ్రీనివాసరావు, వినోద్ రాజు, విజయ్ తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా రమేష్ సాహు మాట్లాడుతూ కళాశాల పరిధిలో దత్తత తీసుకున్న గ్రామాల్లో సేవాకార్యక్రమాలు చేపడతామనీ, విద్యార్థులలో సేవాభావం పెంపొందించేలా కృషి చేస్తానని అన్నారు. తనకు అవకాశం కల్పించిన కోఆర్డినేటర్ అనూరాధకు, ప్రిన్సిపాల్ రాబిల్లి భూషణరావుకు, ఆమదాలవలస సీనియర్ ప్రోగ్రాం అధికారి జలుమూరు రవిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

కంచిలి సమస్యల పరిష్కారానికి వినతి

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి : కంచిలి మండలంలోని పలు గ్రామాల్లో దీర్ఘకాలంగా నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌కు కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి శనివారం జెడ్పీ సమావేశ మందిరంలో వినతిపత్రంను అందజేశారు. వర్షాలు లేక పంటలు లేక కష్టాల్లో కూరుకుపోయిన మండలాన్ని కరువుగా ప్రకటించాలని అభ్యర్థించారు. రైతాంగానికి నష్టపరిహారం అందించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న నాడు నేడు పథకం పది కాంపోనెంట్ వర్క్స్ పూర్తి చేయుటకు నిధులు విడుదల చేయాలని కోరారు. బూరగాం, అంపురం గ్రామాల్లో సచివాలయ భవనాలు, హెల్త్ క్లీనిక్‌లపై న్యాయ సమస్యలను సత్వరం పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. బూరగాం వద్ద జాతీయ రహదారిపై మినీ ఫ్లైఓవర్ నిర్మించి ప్రమాదాల బారి నుంచి రక్షించాలని కోరారు. ఖాళీగా ఉన్న సచివాలయాల్లో సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఎంఎస్‌పల్లి పిహెచ్‌సిని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ కోసం కృషి చేయాలని కోరారు. భువనగిరి కొండపై వరహాలక్ష్మినరసింహస్వామి ఆలయ పరిసరాల్లో అభివృద్ధిపనులకు అటవీ శాఖ అనుమతులకు కృషి చేయాలని కోరారు. బెల్లుపడ గ్రామంలో స్వయంశక్తి సంఘాల ద్వారా కొనసాగుతున్న డిపోను యధావిధిగా కొనసాగించాలని కోరారు.

మోహనరావు (కవిత)కు ఎస్‌జిఎఫ్ సభ్యులు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కవిటీ : మండలంలోని డి.గొనపపుట్టుగ గ్రామానికి చెందిన కొక్కిరి మోహనరావు (కవిత)కు ఎస్‌జిఎఫ్ సభ్యులు 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల కొద్దిరోజుల క్రితం జరిగిన వాహన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కొక్కిరి మోహనరావు(కవిత) కు వైద్య ఖర్చులకు పెద్ద మొత్తంలో ఖర్చు కావడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. జరిగిన ప్రమాదంలో తన చెయ్యి,గుండెకు దెబ్బలు తగిలి వైద్యం కోసం అధిక మొత్తంలో ఖర్చు చేయడంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని స్నేహితుల ద్వారా తెలుసుకున్న ఎస్ జి ఎఫ్ సభ్యులు కొక్కిరి మోహనరావు (కవిత) కుటుంబానికి తక్షణ సహాయంగా 5 వేల రూపాయలు,నిత్యవసర సరుకులను ఎస్ జి ఎఫ్ సంఘ సభ్యులు,స్థానిక ఎంపీటీసీ సభ్యులు చందాన పూర్ణచంద్రుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సంఘ సభ్యులు, పత్రిక ప్రతినిధి కరగాన లక్ష్మీనారాయణ, కరగాన తులసీ దాస్, తెంబ రామ్మూర్తి, బడియా భీమారావు, ప్రతిభ యువజన సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

యోగా భవన్ ప్రారంభోత్సవానికి కృష్ణదాస్‌కు ఆహ్వానం

విశాలాంధ్ర-నరసన్నపేట : పట్టణంలో పెద్దపేట వీధిలో నూతనంగా నిర్మాణం చేసిన యోగా భవన్ ప్రారంభోత్సవానికి నియోజకవర్గ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌కు యోగా భవన్ ప్రతినిధులు శనివారం ఆహ్వాన పత్రిక అందచేశారు. ఈ సందర్భంగా యోగా భవన్ ప్రతనిధులు, బుర్లి శంకరరావు, పాగోటి రాజారావు మాట్లాడుతూ యోగా కోసం స్థలం కేటాయించమని గతంలో కోరగా, ఎమ్మెల్యే కృష్ణదాస్ స్పందించి, స్థలం కేటాయించారని, సుమారు 300మంది యోగా చేసుకొనే విధంగా భవనం నిర్మాణం చేయటం జరిగిందని తెలిపారు. ఈ నెల 9వ తేదీన యోగా భవన్ ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారు చేశామని, ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తప్పకుండా విచ్చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యోగా భవన్ ప్రతినిధులు, యు.బాలగంగాధర్, కోరాడ షణ్ముఖరావు, ముద్దాడ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

సోంపేటలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట పట్టణంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ జి.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి విద్యుత్ వైర్లు మార్చిడి కారణంగా చీకటి సోంపేట, చాకలివీధి, గొల్లవీధి, మెయిన్‌రోడ్డు, పోస్టాఫీసువీధి, అలాగే జింకిభద్ర, బెంకిలి గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

కల్వర్టు పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండలం పలాసపురం పంచాయతీ పరిధిలో గల కాలువలు, గెడ్డ ప్రవాహ స్థలాల్లో ఏడు చోట్ల కల్వర్టుల నిర్మాణానికి సర్పంచ్ తడక జోగారావు శనివారం శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించారు. పల్లెల్లో అభివృద్ధి పనులకు ప్రభుత్వం చేయూత నివ్వడం పట్ల సర్పంచ్‌తో పాటు ఎంపీటీసీ పోలాకి రమణ, దున్న మోహనరావు, పిరియా కృష్ణారావు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

భక్తిశ్రద్ధలతో ఉసిరిక చెట్టుకు పూజలు

విశాలాంధ్ర-కవిటీ : మండలంలోని బెజ్జిపుట్టుగ బార్ల వీధిలో కార్తీకమాస వనభోజనాలు సందర్భంగా శనివారం ఉసిరిక చెట్టుకు అర్చకులు రాజు స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజాము నుండే ఉసిరిక చెట్టు వద్ద లక్ష్మి నారాయణలకు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సామూహిక వనభోజనాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు రాజు స్వామి మాట్లాడుతూ ఉసిరిక చెట్టు వద్ద విష్ణుమూర్తి కి 12 ,16,21 దీపాలు వెలిగించి పూజించడం వల్ల ఆర్థిక బాధలు తొలగి సర్వ సంపదలు కలుగుతాయని భక్తుల నమ్మకం. కార్తీకమసంలో ఉసిరిక చెట్టును పూజించడం వల్ల ఎంతో పుణ్యఫలం లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

టెక్కలి అభివృద్ధి వైకాపా నాయకులకు కనిపించటం లేదా...?

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సూటి ప్రశ్న

విశాలాంధ్ర-టెక్కలి/కోటబొమ్మాళి : టెక్కలి నియోజకవర్గంలో 2014 నుండి 2019 మధ్యకాలంలో జరిగిన అభివృద్ధి టెక్కలి నియోజకవర్గ ప్రజలుతో పటు శ్రీకాకుళం జిల్లా మొత్తానికి కళ్ళెదురుగా కనిపిస్తుంటే వైఎస్సార్‌సీపీ నాయకులకు మాత్రం కనిపించటం లేదాయని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్‌డీవో కార్యాలయం రైల్వే గేటు నుండి అంబేద్కర్ జంక్షన్ మెయిన్ స్ట్రీట్ మెళియాపుట్టి రహదారి, అంబేద్కర్ జంక్షన్ నుండి ఇందిరాగాంధీ జంక్షన్ రహదారి, జగతిమెట్ట నుండి పాతజాతీయ రహదారిని నాలుగు వరుసల రహదారితో పాటు సెంటర్ లైటింగ్, ప్లాంటేషన్, ఎండీవో కార్యాలయం, సిఐ పోలీసు కార్యాలయం, పోలీసు స్టేషన్, తహసిల్దార్ కార్యాలయం, హైవేకు అనుకొని సమగ్ర త్రాగునీటి ప్రాజెక్ట్, రైతుబజార్, చేపల మార్కెట్, ఇండోర్ స్టేడియం, అంబేద్కర్ కాంశ్య విగ్రహంతో పాటుగా పార్క్ అభివృద్ధి, అంబేద్కర్ భవన్, ఎన్‌టీఆర్ ఎర్రన్న పార్కులు, జిల్లా ఆసుపత్రి మరియు ప్రతీ వీధిలో సిమెంట్ రహదారులు ఇలా చెప్పుకుంటూ పోతే 2014 నుండి 2019 మధ్యకాలంలో టెక్కలిలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి జరిగిందని, టెక్కలిలో నేను చేసిన అభివృద్ధి ఈరోజు గర్వంగా చెప్పుకుంటున్నానని, ఇప్పుదున్న నాయకులూ ప్రభుత్వ పెద్దలు నాలా ఒక్క అభివృద్ధి పనైనా పత్రికా ముఖంగా చెప్పుకోగలరాయని ప్రశ్నించారు. ఈ విషయం టెక్కలి నియోజకవర్గ ప్రజలు ఒకసారి గుర్తుకుతెచ్చుకొని ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. 2019 ప్రారంభంలో హుదూద్ గృహ నిర్మాణాలు పూర్తికావడం, నివాసాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పన ప్రారంభం కావడం, ఈలోగా ఎన్నికల నియమావళి రావడం కారణంగా అప్పట్లో నిరాశ్రయులైన లబ్దిదారులకు గృహాల పంపిణీ జరపలేకపోవడం అని, అప్పట్లో అధికార యంత్రాంగం గుర్తించిన జాబితా ఇప్పటికీ టెక్కలి రెవిన్యూ యంత్రాంగం వద్ద ఉందన్నారు .తదుపరి ఏర్పడిన ఈ దుర్మార్గ ప్రభుత్వం గడిచిన నాలుగున్నరేళ్లలో కనీసం అక్కడ పెరిగిన పిచ్చి మొక్కలను కూడా తీయించుకోలేని, ఈ దరిద్ర ప్రభుత్వ పెద్దలు, ప్రతినిధులు ఆ రోజు మేము నిర్మించిన గృహాలను ఈరోజు వారి అనుచరులకు, పార్టీ కార్యకర్తలకు లక్షల్లో అమ్ముకొని పంచు కుంటున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వాలు మారుతుంటాయి కానీ అధికారులు ఎప్పుడు ఉంటారని, అధికార పార్టీ నాయకులకు ఒక రబ్బర్ స్టాంప్‌లా మారి జాబితాను ఆమోదించిన కింది స్థాయి అధికారి నుంచి జిల్లా కలెక్టర్ వరకు, అలాగే లక్షల్లో సొమ్ములు ముట్ట జెప్పి ఇళ్ళు దక్కించుకున్న అనర్హులకు ప్రభుత్వం మరిన వెంటనే ఉన్నత స్థాయి విచారణ జరిపి అక్రమంగా ఇళ్ళు దక్కించుకున్న అనర్హులను, ఈ అక్రమ జాబితా తయారీలో పాలుపంచుకున్న ప్రతీ అధికారి పైన వాళ్ళు ఎంత ఉన్నతమైన స్థానంలో ఉన్న, ఎక్కడున్నా కఠినాతి కఠినమైన చర్యలు తప్పవని పత్రికా ముఖంగా ఆయన హెచ్చరించారు.

2024లో జగనన్న సీఎం చేయడమే లక్ష్యం

- ఎంపీ రామ్మోహన్ నాయుడుకు బుద్ధి చెప్పాలి
- వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఎంవి స్వరూప్ పిలుపు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మరోసారి సీఎం చేయడమే లక్ష్యంగా జిల్లా యువజన విభాగం, అనుబంధ విభాగాలు పనిచేయాలని వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఎంవి స్వరూప్ పిలుపునిచ్చారు. నగరంలోని 80 ఫీట్ రోడ్ లో ఉన్న ఓ హోటల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి యువజన విభాగం ఆత్మీయ కలయిక సమావేశం జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు ఎంవి స్వరూప్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్ మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు పూర్తిస్థాయిలో న్యాయం చేసిన మానవత్వం కలిగిన ముఖ్య మంత్రి జగన్ అని పేర్కొన్నారు. అనంతరం ఎంవి స్వరూప్ మాట్లాడుతూ సచివాలయానికి 20 మంది చొప్పున, మండలానికి 500 మంది, నియోజకవర్గానికి 2000 మందితో నియోజకవర్గ యువజన కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీరంతా జగనన్న సైనికులుగా ఓ సమూహంలా తయారై పార్టీ బలోపేతానికి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేయాల్సి ఉంటుందన్నారు. మండలానికి ఒక జనరల్ సెక్రెటరీ, ఇద్దరు సెక్రటరీలు, ఇద్దరు ఉపాధ్యక్షులతో కలిసి ఐదుగురితో మండల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాస్థాయి ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసి మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్థానిక ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు యువతను ఏ విధంగా మోసం చేస్తున్నారో వివరించి రానున్న ఎన్నికల్లో గట్టి బుద్ధి చెప్పే దిశగా ఈ యువజన విభాగాలు పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా సమస్యలను ఎంపీ రామ్మోహన్ నాయుడు గాలికి వదిలేసారని ఎద్దేవా చేశారు. యువజన విభాగం కమిటీలను నాలుగు నెలల క్రితమే ఏర్పాటు చేయడం జరిగిందని, పదవులు పొందిన ప్రతి ఒక్కరూ దానిని సార్థకం చేసే దిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు 'శ్రీహర్షిత్ రాజం' ప్రణాళికా ప్రసంగం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం, శ్రీకాకుళంలో యూనియన్ పబ్లిక్ కమిషన్ (యు.పి.ఎస్.సి) ప్రిపరేషన్ గురించి డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ విభాగం, స్టూడెంట్ జింఖాన్ సెంటర్ (ఎస్‌గిసి) ఆధ్వర్యంలో లెక్చర్ సిరీస్ క్లబ్ వారు సీక్యూబ్(3) టాక్స్ పేరిట తొలి సెమినార్ నిర్వహించడం ద్వారా విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి 'వక్తగా రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం నూజివీడు పూర్వ విద్యార్థి అయిన ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో మండల పరిషత్ డెవెలప్మెంట్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నటువంటి హర్షిత్ రాజం ముఖ్యపాత్ర పోశించడం విశేషం. అందులో భాగంగా రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం, శ్రీకాకుళం నుండి మరెందరో ఐ.ఎ.ఎస్ ఆఫీసర్లు, గ్రూప్-1 ఆఫీసర్లను తయారు చేయాలనే ధృఢ సంకల్పంతో, విద్యార్థులకు ప్రేరణనందించే విధంగా ఈ సీక్యూబ్ టాక్స్ వన్ డే సెమినార్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సంచాలకులు ప్రొఫెసర్ కె.వి.జి.డి. బాలాజీ గారు స్టూడెంట్ జింఖానా సెంటర్ విభాగాన్ని ప్రశంశిస్తూ భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఓ.ఎస్.డి ఎల్.డి. సుధాకర్ బాబు,పరిపాలన అధికారి ముని రామకృష్ణ, డీన్ అకడమిక్స్ మోహన్ కృష్ణ చౌదరీ, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ గేదెల రవి, ఫినాన్స్ ఆఫీసర్ డా. అసిరినాయుడు, డా. రాకోటి శ్రీనివాసరావు, పి ఆర్. ఓ మామిడి షణ్ముఖ రావు పలువురు ఉపాధ్యాయులు, సహా విద్యార్థినీవిద్యార్థులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడే బలమైన వ్యవస్థ కాంగ్రెస్ పార్టీ

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తున్నాయి
- డిసిసి అధ్యక్షులు డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు

విశాలాంధ్ర-టెక్కలి : భారత రాజ్యాంగాన్ని కాపాడే బలమైన వ్యవస్థ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవాల్సిన అవసరం బాధ్యత ప్రజలందరి పైనా ఉందని శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పేడాడ పరమేశ్వర రావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిరుద్యోగ పోరాట సమితి ప్రధాన కార్యదర్శి మరియు దళిత సంఘం నాయకులు, ఆ సంఘ కార్యవర్గ సభ్యులు డిసిసి అధ్యక్షుల క్యాంపు కార్యాలయం, నౌపడ ఆర్ఎస్ దరి ఇజ్జువరంలో శనివారం కలిసి అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డిసిసి అధ్యక్షులు పరమేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ మౌలిక లక్ష్యాల్ని కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తున్నాయని ఫలితంగా దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని విమర్శించారు. దేశ సమగ్రత, అభివృద్ధి, సంక్షేమం, ఉత్పత్తి తదితర విషయాల గురించి ఆలోచించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ఈ దిశగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ వైపు దేశవ్యాప్తంగా నేడు ప్రజలు మొగ్గు చూపుతున్నారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. భారత్ జోడోయాత్ర చేసి దేశవ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీని పార్లమెంటు నుండి బయటకు నెట్టే ప్రయత్నం చేసిన మోడీని దేశ ప్రజలు త్వరలో గద్దె దింపేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. యువకులు, నిరుద్యోగులు తమను తాము చక్కదిద్దుకుంటూ దేశం కోసం ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నిరుద్యోగ నిర్మూలన దిశగా చిత్తశుద్ధి లోపించిందని జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కోత మధుసూదన్ రావు విమర్శించారు. వ్యాపార దృక్పథంతో ఆలోచించే ప్రభుత్వాలకు ఉత్పత్తి అభివృద్ధి రంగాలు కనిపించవని ఆయన అన్నారు. నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలసముద్రం సూర్యం మాట్లాడుతూ దేశంలోను, రాష్ట్రంలోనూ ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సును తరచూ పెంచుకుంటూ నిరుద్యోగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ సమస్యలను పరిష్కరించే దిశగా కాంగ్రెస్ పార్టీ అడుగులు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నూతనంగా డీసీసీ అధ్యక్షులు బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు ను ఈ సందర్భంగా సన్మానించారు .నిరుద్యోగ పోరాట సమితి బ్రోచర్లను సమావేశంలో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు అక్కురాడ మాధవరావు, నిరుద్యోగ పోరాట సమితి కార్యవర్గ సభ్యులు ఉమాశంకర్, ప్రదీప్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

తుఫానుపట్ల అప్రమత్తంగా ఉండండి

- అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి
- టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : జిల్లాకు మిచౌంగ్ తుఫాన్ ప్రభావం దృష్ట్యా జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయు నిమిత్తం కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జిల్లా ఎస్పీ రాధిక శనివారం సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ రానున్న మిచౌంగ్ తుఫాన్ ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. తుఫాన్ ప్రభావం వల్ల డిసెంబర్ 3,4,5వ తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు పంటలు జాగ్రత్త చేసుకోవాలని, తీర ప్రాంత మండలాల్లో మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లకుండా మండల తాసీల్దార్లు గ్రామాల్లో దండోరా వేయించాలని సూచించారు. మత్స్యకారులు బోట్లను, వలలను, పడవలను జాగ్రత్తపర్చుకోవాలని తెలి పారు. అన్నిశాఖల అధికారులు ఎప్పటి కప్పుడు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రం లో తుఫాన్ కంట్రోల్ రూమ్ ని ఏర్పాటు చేశామని 08942- 240557 నెంబర్ కు అత్యవసర సమయంలో ఫోన్ చేయాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు తీర ప్రాంతాల్లో పర్యటించి వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలను తుఫాన్ షెల్టర్ లకు చేర్చాలని అన్నారు. అవసరమైన సామగ్రి సిద్ధం చేసుకోవాలని తాసీల్దార్లకు సూచించారు. తుఫాన్ గాలుల సమయం లో ఎవ్వరూ బైటకు రాకూడదని ,చెట్ల కింద, విద్యుత్ స్తంభాలు దగ్గర ఉండకూడదన్నారు. వైద్య-ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖ, రహదారులు భవనాల శాఖ, ఎస్.ఇ. ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు సిబ్బంది ఖచ్చితంగా అందుబాటు లో ఉండాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అవసరమైన మందులను సిద్ధం చేసుకోవాలని, జిల్లాలో 108 వాహనాలు అన్ని మండలాల్లో సిద్ధంగా ఉన్నాయని అత్యవసర సమయంలో వినియోగించు కోవాలని తెలిపారు. ఎన్ డీ అర్ ఎఫ్, ఎస్ టీ అర్ ఎఫ్ బృందాలకు సంబంధిత ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. జనరేటర్లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సీల్దార్లను ఆదేశించారు. మిచౌంగ్ తుఫాన్ ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని, ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని ప్రజలు భయపడకుండా జాగ్రత్తగా ఇళ్ళల్లోనే ఉండాలని తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో ఎస్పీ జీఆర్ రాధిక, డిఆర్‌ఓ జయదేవి, టెక్కలి సబ్ కలెక్టర్, పలాస ఆర్.డి.ఓ, మునిసిపల్ కమిషనర్లు, మత్స్య శాఖ, పంచాయతీ రాజ్, పౌర సర్ఫరాలశాఖ, ఎస్.ఇ వంశధార, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ సంబంధిత అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

నియోజకవర్గంలోని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

- ఎమ్మెల్సీ నర్తు రామారావు

విశాలాంధ్ర-కవిటి : ఇచ్చాపురం నియోజకవర్గంలో పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ శ్రీకర్ బి లాఠకర్‌కు కలిసి ఎమ్మెల్సీ నర్తు రామారావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని నాలుగు మండలాలు ఇచ్చాపురం, కవిటి, కంచిలి, సోంపేట, మున్సిపాలిటీ లను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు.మండలం లోని బెలగాం గ్రామ పంచాయతీలోని రాపక పుట్టుగ గ్రామంలో గల పాఠశాలకు అదనపు భవనం మంజూరి చేయాలని,గొర్లెపాడు గ్రామ పంచాయతీలో గల ఖజూరు గ్రామం నుండి హైవే వరకు గల పెద్ద కాలువను శుభ్రపరుచుటకు తగు చర్య తీసుకోవాలని, ఇచ్చాపురం వద్దు మండలం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓపెన్10వ తరగతి పరీక్షా కేంద్రం మంజూరి చేయాలని, ఇచ్చాపురం గ్రామం లో బహుడా నది వద్ద వరద గట్టు నిర్మాణం కొరకు నిధులు మంజూరి చేయాలని కోరారు.

రెండు మండలాల మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-సారవకోట/జలుమూరు : జలుమూరు-సారవకోట మండలాల మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ పాల్గొన్నారు. ఆయనతోపాటు డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, డిసిసిబి మాజీ చైర్మన్ డోల జగన్, ఎంపీపీలు వాన గోపి, ఆరంగి మురళీధర్, వైస్ ఎంపీపీలు తంగి మురళీ కృష్ణ, గునుపురం రామారావు, చింతల వెంకటరమణ, పిఎసిఎస్ అధ్యక్షులు పోన్నాన దాలినాయుడు, మొజ్జాడ శ్యామలరావు, గొల్లంగి వెంకట్రావు, పాగోటి రాజప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, లుకలాపు రవి, వరుదు వంశీకృష్ణ, జేసీఎస్ కన్వీనర్ ధర్మాన జగన్, నక్క తులసీదాస్ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు పతివాడ గిరీశ్వరరావు, బొబ్బాది ఈశ్వరరావు, సవర శైలజ, పుట్టా ఆదిలక్ష్మి, పైడి విఠల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పెరుమాళ్ల భారతమ్మ, ఉపాధ్యక్షులు బొంగు కొండయ్య మరియు డైరెక్టర్లు వాన గోవిందరావు, కూన జగన్నాకులు, దండుపాటి రమణమ్మ,

మామిడి రాజకుమారి, పొన్నాన హరిప్రసాద్, యజ్జల నీలవేణి, కళ్యాణం సుశీల, అనంతపల్లి భాను, రావాడ ఉమా, షేక్ యాకూబ్, ధర్మాన పద్మావతి, పంచిరెడ్డి సత్యనారాయణ, వారణాసి కాంతారావు లచే సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, వ్యవసాయ శాఖ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సన్మాన కార్యక్రమం చేపట్టారు.